క్లుప్తంగా

శ్రీరాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రాజాపేట : మండలంలోని సింగారం గ్రామంలో శనివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. సాయంత్రం ఒగ్గు కళాకారులచే శ్రీ రాజరాజేశ్వర స్వామి కల్యాణం కథారూపంలో వినిపించారు. నేడు పెద్దపటం, ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ఊరేగింపు, భక్తులకు అన్నదానం, పద్మశాలీలచే స్వామివారి సేవ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, సోమవారం గణపతి హోమం, పూర్ణాహుతి, అగ్నిగుండాలు, పెద్దగొలుసు తెంపుట నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కర్ల కర్ణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పారుపల్లి సుమలత లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ గడీల నిర్మల నర్సింహులు, చైర్మన్ మేడమైన శంకర్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రంగయ్యకు ఎమ్మెల్యే పరామర్శ


రంగయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణంలోని బ్రాహ్మణవాడ కాలనీకి చెందిన డాక్టర్ తిరునగరి రంగయ్యను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు అబ్బగాని వెంకట్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత


భూదాన్‌పోచంపల్లి : రమేష్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సోలిపురం చంద్రారెడ్డి(75) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామ పీఏసీఎస్ డివిడెండ్ నిధి ద్వారా చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహారెడ్డి మృతుడి కుటుంబానికి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, మహేందర్, సీఈఓ నర్సింహ, సిబ్బంది నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు గొట్టిముక్కుల రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అందించిన రూ.5వేల ఆర్థిక సాయం శనివారం యూత్‌కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కుక్క కుమార్, కీర్తి సంజీవ, బిట్ల గణేశ్, చేరాల సుధీర్ ఉన్నారు. అదేవిధంగా సామాజిక కార్యకర్త సీత మురళి మృతుడు రమేశ్ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

పాఠశాలకు స్టేజీ డెకరేషన్ పరదాల బహూకరణ

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలకు దంతూరి లక్ష్మీరాజయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు దంతూరి వెంకటేశ్వర్లు (ఎంపీఓ), దంతూరి మల్లిఖార్జున్ (డీఈ టీఎస్‌పీడీసీఎల్ భువనగిరి) అందజేసిన రూ.25వేల విలువగల డెకరేషన్ పరదాలను శనివారం స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో నేతాజీ, శివాజీ యువజన సంఘాల అధ్యక్షుడు పి.శ్యాంతన్‌రాజు, కోరె మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళి, ఎలగందుల శ్రీను, యాస కిరణ్, అనిల్, సుభాష్ పాల్గొన్నారు.

నేడు దంతూర్‌లో వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామంలో కొత్త రంగయ్యగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు కొత్త రాజుగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లేష్


నియామకపత్రం అందజేస్తున్న అయిలయ్య

తుర్కపల్లి : మండలంలోని గంధమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జింకల మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆవుల అశోక్, ఉపాధ్యక్షుడు జూపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పాల్గొన్నారు.

హరహర మహాదేవ.. శంభో శంకర


భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


భువనగిరి : పట్టణంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నృత్యాలు చేస్తున్న చిన్నారులు

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా శనివారం మహాశివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీ పచ్చల కట్టసోమేశ్వరాలయం, దోబివాడలోని దక్షణేశ్వరాలయం, బ్రాహ్మణవాడలోని శ్రీ భవానీ రామలింగేశ్వరాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అభిషేకం నిర్వహించారు. శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో స్వామి వారి కల్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే పట్టణంలోని ఖిలానగర్, ఆజాద్ రోడ్డులోని శివాలయాలలో భక్తులు ఉదయం నుంచే స్వామివారి దర్శనం కోసం బారులుదీరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య, మార్కెట్ చెర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడి పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు. సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు

మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో ఆవరణంలో ఉషోదయ భారత్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే ఆలయంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అభిషేకం చేసి పూజలు చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామపరిధిలోని రమణేశ్వరంలో బంగారం శివలింగానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పూజలు నిర్వహించారు.

రాజాపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

మోటకొండూరు : మండల వ్యాప్తంగా శనివారం మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చాడ, సంగెపెల్లి, కాటపల్లి, ఇక్కుర్తి గ్రామాల్లో శివాలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

వలిగొండ : మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం మండలంలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి అనుబంధ దేవాలయం శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, స్థానిక ఆలయాల్లో భక్తులు బారులు దీరారు. అనంతరం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా శనివారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు బాలులుదీరారు. భక్తులు శివలింగాలకు అభిషేకాలు చేశారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను శనివారం ప్రజలు, భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయంలోని నువ్వులతో తయారు చేసిన శివ లింగానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, ఆలయ కమిటీ అధ్యక్షుడు రామచంద్రు, కృష్ణయ్య, యాదగిరి పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షురాలు చాడ మంజుల బృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

సామూహిక ఉమామహేశ్వరుల వ్రతాలు

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలలో శివనామస్మరణతో మార్మోగాయి. కాగా మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో మార్కండేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక ఉమామహేశ్వరుల వ్రతాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు చండీకేశ్వర్, భజనమండలి అధ్యక్షుడు భోగ నర్సింహ, ఉపాధ్యక్షుడు భోగ హరిశంకర్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

నల్ల వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో..

పట్టణ కేంద్రంలోని నల్ల వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో 101యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. కాగా కౌన్సిలర్ మోటె రజిత రాజు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సుధీర్‌కుమార్, లింగస్వామి, కిరణ్, విక్రమ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : మహా శివరాత్రిని పురస్కరించుకొని పట్టణంలోని పలు శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొత్త గుండ్లపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ పూజల్లో పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక భక్తులకు పండ్లు, ఖర్జూర పంపిణీ చేశారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ఉపవాస దీక్షలను చేపట్టి, శివనామస్మరణలతో ప్రత్యేక పూజలను, అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని సైదాపురంలోని వీరభద్రస్వామి ఆలయంలో టీపీసీసీ మెంబర్ బీర్ల అయిలయ్య, శివ పార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కర్రె వెంకటయ్య, బీరయ్య, రమేష్, రాములు, సువర్ణ, కవిత, పద్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శివరాత్రి ఉత్సవాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు(ఎం)లోని శ్రీరామలింగేశ్వర దేవాలయంలో జాగారం ఉన్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. కొరటికల్‌లో శివరుద్ర జపయజ్ఞం నిర్వహించారు. రహీంఖాన్‌పేట శివాలయంలో పరమేశ్వరుల కల్యాణం జరిపించారు.

గుండాల : మండలంలోని వివిధ గ్రామాల్లో, మండల కేంద్రంలో శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టి ఉపవాసాలున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

తుర్కపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పడాలవనిత శ్రీనివాస్, సోక్కుల మోహన్ రెడ్డి, రామ్మోహన్ శర్మ, జగదీష్, శ్రీవాణి వెంకటేష్, శ్రీవాణి అమరసింహారెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివశంకర పార్వతి దేవాలయంలో శనివారం రాత్రి శ్రీ శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ జక్తి కృష్ణావధాని అర్చక బృందం ఉదయం హోమం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు వేద మంత్రోచ్చరణలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంచ వీరారెడ్డి స్నేహలతారెడ్డి, ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ అలివేలుతో పాటు పలువురు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు.

రామన్నపేట : మహాశివరాత్రి వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సిరిపురంలో ఏళ్ల బుచ్చిరెడ్డి దంపతులు గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఏళ్ల సంతోష్‌రెడ్డి గోవును దానం చేశాడు. ఎస్‌ఐ ఎం.లక్ష్మయ్య ఇంద్రపాలనగరం శివాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, పిట్ట క్రిష్టారెడ్డి, కాటిపల్లి సిద్ధమ్మయాదయ్య, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీ రమేష్, మహేందర్‌రెడ్డి, పారిజాత, సుధీర్‌బాబు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శివాలయాలలో ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. కొలనుపాక కోటిలింగాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మర్యాల శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. మైలారం, బోడబండ నర్మద రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మండలంలోని ఫక్కీరుగూడెం శివాలయంలో రుద్రహవన హోమం నిర్వహించారు. నాగినేనిపల్లి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివుడికి అభిషేకం నిర్వహించారు.


భువనగిరి : సోమేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు


యాదగిరిగుట్ట రూరల్ : శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య

కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు దామోదర్‌గౌడ్, ఎంపీటీసీ అనితాఈశ్వర్‌గౌడ్, అరుణఆనంద్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని శివాలయాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు సీతారామ్మూర్తి, వెంకాచారి, ఆలయ చైర్మన్ వెంకటేశం, భక్తులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంతో పాటు రాచకొండ, జనగాం, వాయిలపల్లి, సర్వేల్, పుట్టపాక, గుజ్జ, గుడిమల్కాపురం, చిల్లాపురంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో తదితర గ్రామాల్లో శివ పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. రాచకొండ తవ్వకాల్లో బయల్పడిన శివలింగానికి పూజలు నిర్వహించారు.

బీబీనగర్ : మండలంలోని మక్తా అనంతారం గ్రామంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీశ్రీనివాస్, వేణుగోపాల్, లావణ్య పాల్గొన్నారు.


బీబీనగర్ : మహాదేవపురంలో ఉమామహేశ్వర కల్యాణం


రాజాపేట : శివాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


మోత్కూరు : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో వ్రతంలో పాల్గొన్న భక్తులు


భువనగిరి : దక్షణేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి


రామన్నపేట : శివలింగానికి అభిషేకాలు చేస్తున్న మహిళలు


వలిగొండ : గుట్టపై శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


సంస్థాన్ నారాయణపురంలో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు


మోత్కూరు : సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న కళాకారులు


భువనగిరి : సోమేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న జిట్టా బాలకృష్ణారెడ్డి


ఆత్మకూరు(ఎం)లో శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


బొమ్మలరామారం : మర్యాల శివాలయంలో దేవతామూర్తుల విగ్రహాలతో భక్తులు


తుర్కపల్లి : కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పీడీ యాక్టు నమోదు చేయాలి


అడ్డగూడూరు : ఎస్‌ఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

భువనగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై పీడీ యాక్టు నమోదు చేయాలని కోరుతూ వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ మాట్లాడారు. ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరకాల రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షకీల్, పట్టణ అధ్యక్షుడు సాయినివాస్, నాయకులు సోహైల్ తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను దూషించిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని శనివారం మాలమహానాడు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఎలిజాల ప్రవీన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతరాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసాద్‌ను దేశద్రోహిగా భావించి అతడిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఆయన వెంట కురిమిల్ల కరుణాకర్, బోడ సామెలు, నవీన్, సుధాకర్, ప్రసాద్ ఉన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

రామన్నపేట : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన శనివారం మండలంలోని జనంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మేడబోయిన రఘుప్రసాద్ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో ఆఫ్‌చేసి ఉన్న టీవీతో పాటు ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి.

నిధానపల్లిలో ధ్వజారోహణ వేడుకలు


మల్లన్నగుట్టపై ధ్వజారోహణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మలన్న గుట్టపై కొలువైఉన్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి అర్చకత్వంలో గణపతి, అష్టదిక్పాలక, ధ్వజపటల పూజల అనంతరం ధ్వజారోహణచేసి సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు బిల్వార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, ఆలయ చైర్మన్ కొండ మల్లయ్య, కమిటీ సభ్యులు కడారి భిక్షమయ్య, నర్సింహ, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

కనులపండువగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రామన్నపేట : మండలంలోని సర్నేనిగూడెం గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు శాస్త్రోక్తంగా గాయత్రీధారణ, కన్యాదానం, మాంగల్యధారణ, తలంబ్రాలు పోసే ఘట్టాలను నిర్వహించి వాటి ప్రాశస్త్యంను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్నె రాణి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి, నన్నూరి కుటుంబాల వారు పాల్గొన్నారు.

హజ్రత్ గాలీబ్ షాహిద్ ఉర్సు


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని రాచకొండలో గల హజ్రత్ గాలీబ్ షాహిద్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి భక్తులు దర్గాకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాపై దట్టీలను కప్పి, పూలను వేసి మొక్కులను తీర్చుకున్నారు. ఉర్సులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దంపతులు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే అనంతరం మెట్లబావిని పరిశీలించారు. ఆయన వెంట పలువురు అధికారులు, నాయకులు, మసీద్ కమిటీ సభ్యులు ఉన్నారు.


బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి


వలిగొండ : మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

వలిగొండ : బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పనుమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోకారంలో నిర్వహించిన ప్రజా గోస – బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప ప్రత్యేక రాష్ట్ర ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబాన్ని మాత్రం ఎంతో అభివృద్ధి చేసుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తెలియపర్చాలని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఏలే చంద్రశేఖర్, బైరు మల్లేశం, సత్తయ్య, సుధాకర్, కృష్ణ, అశోక్‌డ్డి, అనిల్‌కుమార్, శ్రీశైలం, మల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు : సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని చాడ గ్రామంలో ప్రజాగోస – బీజేపీ భరోస శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ శ్రేణులు వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే విధంగా కృషిచేయాలన్నారు. సమావేశంలో పైళ్ల వెంకట్‌రెడ్డి, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జోరుక ఎల్లేశ్, స్వామి, రమేష్, కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో శనివారం ప్రజా గోస – బీజేపీ భరోసాలో భాగంగా కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్నర్ మీటింగ్ జిల్లా కో అర్డినేటర్ ఏసీరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చిక్క కృష్ణ, వెంకటేష్, సాయి, శేఖర్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మోటకొండూరు : మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్